


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జూన్ 7, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## వానలతో చల్లబడనున్న తెలంగాణ

రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాల సూచన

మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, నల్లగొండలో భారీ వర్షాల అవకాశం

జార్ఖండ్ నుంచి తెలంగాణ వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావం

ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు

వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువే

హైదరాబాద్‌లో కురిసిన వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత ఖమ్మంలో 42.4 డిగ్రీలు

హైదరాబాద్ : తెలంగాణలో వర్షాల జోరు కొనసాగుతున్నప్పటికీ రానున్న రెండు రోజులు చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. జార్ఖండ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ద్రోణి ఛత్తీస్‌గఢ్ మీదుగా తెలంగాణ వరకు విస్తరించి సముద్ర మట్టానికి

(మిగతా 2వ పేజీలో)

## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్

సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్

కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య

ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ



పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి

(మిగతా 2వ పేజీలో)



## నీట్‌పై నినాదం.. ఢిల్లీలో 'కాక్రోచ్' కదలిక

విద్యా వ్యవస్థలో సంస్కరణలు కోరుతూ జంతర్‌మంతర్‌లో భారీ నిరసన

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, యువత, తల్లిదండ్రుల తరలివచ్చిన తీరు

అమెరికా నుంచి వచ్చిన వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఆవేశపూరిత ప్రసంగం

సోషల్ మీడియా ఉద్యమం నుంచి వీధి పోరాటానికి 'కాక్రోచ్ జనతా పార్టీ'

విద్య, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం నినాదాలు

స్పందించకపోతే దేశవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో ఉద్యమిస్తున్న యువజన వేదిక శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద

(మిగతా 2వ పేజీలో)



## 2028లో మళ్లీ కేసీఆరే సీఎం

కేసీఆర్ నాయకత్వంలోని మలిదశ ఉద్యమమే తెలంగాణ ఆవిర్భావానికి కారణం

తెలంగాణపై అవగాహన లేక మాట్లాడుతున్న నేతలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం

కరువులు, వలసలకు ప్రతీకగా ఉన్న తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన ఘనత కేసీఆర్‌ది

బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం, విద్యుత్, పరిశ్రమల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రం

ఏఐ యుగానికి అనుగుణంగా వచ్చే 25 ఏళ్ల తెలంగాణకు స్పష్టమైన విజన్

తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రవాసులు భాగస్వాములు కావాలి

మలేసియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ అభివృద్ధి, రాష్ట్ర హక్కులు, జల వనరులపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న కొందరు నాయకులు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ విశ్వసించరని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 2028లో మరోసారి గులాబీ జెండా ఎగురుతుందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో

(మిగతా 2వ పేజీలో)

## మేం పన్నులు కట్టి.. ఢిల్లీకి సలాం కొట్టాలా?

పార్లమెంట్ సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

మహిళా రిజర్వేషన్ల పేరుతో కేంద్రం రాజకీయ జిమ్మిక్కులు

తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లిస్తున్నారు

త్వరలో 5 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్

'హైడ్రా'తో జలవనరుల ఆక్రమణలకు చెక్

రోజుకు 18 గంటలు పని చేస్తున్నా.. ప్రజల కోసమే అంకితం

'ది హిందూ' ముఖాముఖిలో సీఎం రేవంత్



బెంగళూరు/హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ సీట్ల పెంపుతో ముడిపెట్టడం రాజకీయ జిమ్మిక్కేనని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థికాభివృద్ధికి అధికంగా తోడ్పడుతున్నప్పటికీ కేంద్రం నుంచి తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "మేం ఎక్కువ పన్నులు కడతాం.. తక్కువ తీసుకుంటాం. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి అందరూ ఉత్తరాది రాష్ట్రాల వారే. మరి మేం పన్నులు కట్టి ఢిల్లీకి సలాం కొట్టాలా?" అని ప్రశ్నించారు. 'ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత: తెలంగాణకు సుపరిపాలన'

(మిగతా 2వ పేజీలో)

# నందు కపుల్స్ చేతిలో మోసపోయిన కాప్రా వాసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో మరో కేసు

- ఉద్యోగం పేరుతో 22 లక్షలు వసూలు
- ఫేక్ సిఓఎస్ లు ఇచ్చారని బాధితుడి ఆవేదన
- 2025 అక్టోబర్, నవంబర్‌లో ఘటన
- లండన్‌కు రాకుండా తనపై 10 ఏళ్ల బ్యాన్
- ఈడి,సీబీఐకి బాధితుల ఫిర్యాదు
- రమా నందన,మధుకర్ తల్లుల పేరిట ఆఫీస్











కాప్రా, వార్త మిర్రర్, జూన్ 6 : బొంగురు గొంతుతో రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో ఫేమస్ అయిన నందు కపుల్స్ మరో చీటింగ్ బాగోతం వెలుగులోకి వచ్చింది.విదేశాల్లో ఉన్న విద్యార్థుల బలహీనతలను ఆసరా చేసుకుని నిలువెత్తు మోసాలకు పాల్పడుతూ వందల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. నందు కపుల్స్ చేతుల మోసపోయిన కాప్రాకు చెందిన సురేష్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నాలుగు బోగస్ సి ఓ ఎస్ లు ఇచ్చి 10 ఏళ్లపాటు లండన్ కు రాకుండా చేశారని, తన వద్ద నుంచి 22 లక్షల రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపించారు. నందు కపుల్స్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫిర్యాదుల పరంపరన సాగుతుంది. ఆంధ్రలో ఇప్పటికే నందు కపుల్స్ పై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.రమా నందన్, మధుకర్ తల్లుల పేరిట నందూస్ కపుల్స్ గుంటూరులో కార్యాలయం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు వీరి బారిన పడ్డ బాధితుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తుంది. నందు నందు నందు నందు కిచెన్ పేరిట, మరో కన్సల్టింగ్ పేరిట ఉద్యోగాలు కల్పిస్తామంటూ తప్పుడు సి ఓ ఎస్ లిస్టు కోట్ల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారని, అమాయక విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని వారు విమర్శిస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా నందు కపుల్స్ ఈ బాగోతానికి తెరలేపడంతో ఇటీవలే ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రతి ఒక్క బాధితుడు నుంచి సుమారు 20 లక్షల రూపాయలకు పైగా నివసించేసినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర పోలీసులు అఫీషియల్ సైట్ లో నందు కపుల్స్ ఫోటోతో ఎక్స్ లో పోస్ట్ సైతం పెట్టారు. ఈడి,సిబిఐ,సిసిఎస్ లకు బాధితులు ఫిర్యాదు చేశారు.నందు కపుల్స్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని ఇకపై ఎవరూ మోసపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు.

# డేస్ స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ.. జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ వారిచే గౌరవ డాక్టరేట్ అందుకున్న -- కపిల్ కుమార్ అగర్వాల్

- మానవసేవే... మాధవసేవగా దశాబ్దికాలంగా చేస్తున్న సేవలకు -- కపిల్ కుమార్ అగర్వాల్ ను వరించిన అత్యున్నత గౌరవ డాక్టరేట్
- తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన డేస్ స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన -- కపిల్ కుమార్ అగర్వాల్






వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతానికి చెందిన సామాజికవేత్త, కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ 12 సంవత్సరాలుగా "మానవసేవే... మాధవ సేవగా" ఆలయాల భక్తులకు, అనాథ ఆశ్రమ విద్యార్థులకు, ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, నిరుపేద బస్తి వాసులకు, రోడ్డుపైన అనాథలకు "అన్నప్రసాద వితరణ" వేసవికాలంలో "మంచినీరు



మజ్జిగ" సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న సేవలను గుర్తించి నేడు "డేస్ స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ" జై భీమ్ యూనిటీ ఫౌండేషన్" వారు కపిల్ కుమార్ అగర్వాల్ కు అత్యున్నత గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు.నేను 12 సంవత్సరాలుగా "మానవసేవే ...మాధవ సేవగా" మా సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి స్థాపించిన నుంచి నేటికీ నిరంతరం మా సేవలు కొనసాగిస్తున్నాం అనాధలకు, అభాగ్యులకు, ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, అనాథ పాఠశాల విద్యార్థులకు, మేము చేస్తున్న సేవలు మాకు ఎంతో సంతోషాన్నిస్తాయని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే వారి కండల్లో ఉన్న ఆనందాన్ని చూసి ఎంతో సంతోషపడతామని తెలిపారు. నాకు అత్యున్నత గౌరవ డాక్టరేట్ అందించిన "డ్రెస్ స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ" జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ వారికి ఇన్ని సంవత్సరాలుగా అనునిత్యం మా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న మా సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

# ఆప్త మిత్రుడికి జన్మదిన అభినందనలు తెలిపిన- మిత్రబృందం

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రముఖ రియాల్టర్, స్వయంసేవక్, సంస్థాన్ వివేకానంద యువ కేంద్ర సీనియర్ సభ్యులు, కల్లెట్ల నర్సింగ్ సాగర్ జన్మదిన వేడుకలను వారి మిత్రులు సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూధం శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో కల్లెట్ల నర్సింగ్ సాగర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అక్కనపల్లి వీరయ్య వీరి సమక్షంలో నర్సింగ్ సాగర్ తో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మా ఆత్మ మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఆనందం గా ఉందని తెలిపారు ఇలాంటి పుట్టినరోజు వేడుకల్లో మరెన్నో స్నేహితులమధ్యఘనంగాజరుపుకోవాలనివారు ఆకాంక్షించారు



# నేచర్ నివాస్ లో నర్సింగ్ జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపిన - సి.ఎండి సికీలమెట్ల శ్రీహరి

- శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన- రియాల్టర్స్ గుండగోని మధు గౌడ్- బండారు మనుదీప్- గణేష్ సాగర్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో ఎల్ బి నగర్ నేచర్ నివాస్ డెవలపర్స్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థలో అకౌంటెంట్ గా పని చేస్తున్న మిత్రుడు కల్లెట్ల నర్సింగ్ సాగర్ పుట్టినరోజు సందర్భంగా ఆ సంస్థ సీ.ఎండి సికీలమెట్ల శ్రీహరి, ప్రముఖ రియాల్టర్ గుండగోని మధు గౌడ్, భ్రమరాంబికా ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, సీనియర్ పాత్రికేయులు, ప్రాపర్టీస్ అడ్వైజర్ గొల్లూరి గణేష్ సాగర్ నర్సింగ్ సాగర్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# బలహీన గిరిజన తెగల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి- ఆంగోత్ కృష్ణ నాయక్

- మహేశ్వరం బిజెపి ఎస్ టి మోర్చా మండల కమిటీ ఎన్నిక



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

మహేశ్వరం మండలం భారతీయ జనతా పార్టీ ఎస్ టీ మోర్చా మండల కమిటీని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు తెలగమల్ల యాదేశ్ ఆదేశాల మేరకు మహేశ్వరం మండల ఎస్ టి మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పి. భాస్కర్ ఎం టిల్లు ఎం భాస్కర్, ఆర్. శంకర్, జనరల్ సెక్రెటరీ గా రామావత్ హరిలాల్, వి. రెడ్యా, కార్యదర్శులుగా సాయిధర్ రాథోడ్, రమేష్, ధన్య వెంకటేష్, కోశాధికారిగా ఎం. రాజు, మీడియా కన్వీనర్ గా ఎన్. నగేష్, మీడియా కో కన్వీనర్ గా ఎం. కుమార్, ఐటీ కన్వీనర్ గా గోపాల్, ఐటి కో కన్వీనర్ గా జైహింద్, కార్యవర్గ సభ్యులుగా తపురియ, అఖిల్, శ్రీను, సురేష్, ప్రదీప్ తదితరులను ఎన్నుకున్నారు

## గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు

ఆంగోత్ కృష్ణ నాయక్ పీ.ఎం జన్మన్ బలహీన గిరిజన తెగల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకం దీని ద్వారా పక్కా ఇండ్లు, త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, మార్గాలు మరియు మొబైల్ కనెక్టివిటీ మౌలిక వసతులు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని అలాగే "వన్ ధన్ యోజన" అటవీ ఉత్పత్తులను సేకరించే గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించడానికి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి కేంద్రం ఆర్థికంగా గిరిజనులకు చేయూతనిస్తుందని అన్నారు. గిరిజన విద్యాభివృద్ధికి అక్షరాస్యత పెంపులకు మరియు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్రం ఈ పథకాలను అమలు చేస్తుంది "ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్" ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడానికి నివాస వసతి తో కూడిన పాఠశాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి తండాకు, గడపగడపకు తీసుకువెళ్తామని తెలిపారు

# అబ్బ.. ఎంత చల్లని కబురో.. తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వాతావరణం ఎలా ఉంటుంది..? ఇదిగో వెదర్ రిపోర్ట్

తెలుగు రాష్ట్రాల్లో ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించగా, తెలంగాణలోనూ మరో ఒకటి రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీ, తెలంగాణలో వర్షాలు కురవడంతోపాటు, ఉష్ణోగ్రతల తగ్గుదల నమోదయ్యే అవకాశముందని అధికారులు వెల్లడించారు.అబ్బ.. ఎంత చల్లని కబురో.. తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వాతావరణం ఎలా ఉంటుంది..? ఇదిగో వెదర్ రిపోర్ట్తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణం నెలకొంది. ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలు కురుస్తున్నాయి.. ఈ సమయంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే.. రుతుపవనాలు ఏపీనికి తాకగా.. తెలంగాణలో నేడో, రేపో నైరుతి రుతుపవనాలు తాకనున్నాయని పేర్కొంది.. దీని ప్రభావంతో వర్షాలు కురవడంతోపాటు.. ఉష్ణోగ్రతలు తగ్గుతాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకారం.. శనివారం(జూన్ 6) నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమ జిల్లాల్లోని కొన్నిప్రాంతాలు తాకినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రానున్న 2-3 రోజులు రాష్ట్రంలో మరింత విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో కురిసే మొత్తం వర్షపాతం సాధారణ స్థాయి కంటే కొంత తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అయితే, స్థానిక వాతావరణ మార్పుల (ఢాశీఝఖ్రీ ఔమఫ్ప్రవతీ జుటటవష్మం) వల్ల కురిసే వర్షాలు ఈ లోటును కొంత మేరకు భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. కాకపోతే, ఈసారి రుతుపవనాల గమనంలో తరచూ విరామాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంటే కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసి,మరికొన్ని రోజుల పాటు వాతావరణం పొడిగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. రైతులు ఈ మార్పులను గమనించి, తదనుగుణంగా తమ పంట ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.నైరుతి రుతుపవనాల సీజన్‌లో (జూన్-సెప్టెంబర్ 2026) ఆంధ్రప్రదేశ్ లో వర్షపాతం సూచనలు క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

## సాధారణం కంటే తక్కువ వర్షపాతం:

ఆంధ్రప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో ముఖ్యంగా పోలవరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, మార్కాపురం, అనంతపురము, వైఎస్ఆర్ కడప, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం: ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.సాధారణ వర్షపాతం: శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో సాధారణ వర్షపాతం కురిసే అవకాశం ఉందన్నారు.ఆదివారం, సోమవారం వర్షాలుఆదివారం, సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఆదివారం (07-06-2026) పల్నాడు, మార్కాపురం, కర్నూలు,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.మరోవైపు రేపు శ్రీకాకుళం జిల్లాలో 12 మండలాలు, విజయనగరం 22, మన్యం 12, అల్లూరి1, పోలవరం 2, విశాఖ 1,కాకినాడ 8 మొత్తంగా 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 104 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.తెలంగాణకు వాతావరణశాఖ చల్లటి కబురుతెలంగాణకు వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆదివారం కానీ.. సోమవారం కానీ.. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్నాయి.. ఇప్పటికే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.. తేలికపాటి వర్షాలతో వాతావరణం చల్లబడింది.. ఈ క్రమంలో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం: ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.సాధారణ వర్షపాతం: శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో సాధారణ వర్షపాతం కురిసే అవకాశం ఉందన్నారు.ఆదివారం, సోమవారం వర్షాలుఆదివారం, సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఆదివారం (07-06-2026) పల్నాడు, మార్కాపురం, కర్నూలు,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.మరోవైపు రేపు శ్రీకాకుళం జిల్లాలో 12 మండలాలు, విజయనగరం 22, మన్యం 12, అల్లూరి1, పోలవరం 2, విశాఖ 1,కాకినాడ 8 మొత్తంగా 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 104 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.తెలంగాణకు వాతావరణశాఖ చల్లటి కబురుతెలంగాణకు వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆదివారం కానీ.. సోమవారం కానీ.. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్నాయి.. ఇప్పటికే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.. తేలికపాటి వర్షాలతో వాతావరణం చల్లబడింది.. ఈ క్రమంలో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆదివారం కానీ.. సోమవారం కానీ.. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్నాయి.. ఇప్పటికే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.. తేలికపాటి వర్షాలతో వాతావరణం చల్లబడింది.. ఈ క్రమంలో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# పర్యావరణ పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: డాక్టర్ సి.హెచ్. భద్ర

ప్రపంచ పర్యావరణ సంస్థ, అగస్త్య హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 6 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ పర్యావరణ సంస్థ మరియు అగస్త్య హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్‌లోని అగస్త్య హాస్పిటల్స్‌లో పర్యావరణ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. సంస్థ సీనియర్ ఉపాధ్యక్షురాలు శిల్పిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సి. హెచ్. భద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. హెచ్. భద్ర మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం మానవ ఆరోగ్యంతో పాటు వైద్య రంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కాలుష్యం భూమిపై జీవజాతి మనుగడకే ముప్పుగా మారిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అగస్త్య హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ ఆసుపత్రిలో పచ్చదనాన్ని పెంపొందిస్తూ రోగులకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ కమల్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా తీసుకెళ్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాలలు, దేవాలయాలు, ఆసుపత్రులను పర్యావరణ అవగాహన కేంద్రాలుగా తీర్చిదిద్దే కార్యక్రమం ప్రశంసనీయమన్నారు. ఎగ్జిక్యూటివ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ మాదాటి మాట్లాడుతూ, "స్వచ్ఛ హాస్పిటల్ -- స్వచ్ఛ భారత్" లక్ష్యంతో ఆసుపత్రిలో పరిశుభ్రత, పచ్చదనాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సీనియర్ ఉపాధ్యక్షురాలు శిల్పిక మాట్లాడుతూ, బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై ఇప్పటికే 15 వేల మందికి పైగా బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బయోడిగ్రేడబుల్ శానిటరీ న్యాప్కిన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆదివాసీ ప్రాంతాల్లో లక్ష మందికి పైగా మహిళలకు ఆరోగ్య, పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాదాటి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ దేశ సంరక్షణతో




సమానమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం పది మొక్కలు నాటి కాలుష్య నిర్మూలనలో భాగస్వాములు కావాలని సూచించారు. సంస్థ గౌరవ సలహాదారు విశ్వ గురు గల్లా ప్రకాష్ మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడే వారికి ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు లభిస్తాయని అన్నారు. సీనియర్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం గత రెండు దశాబ్దాలుగా జూట్, క్లాత్ బ్యాగుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి తులసి మొక్కలు, జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. జాతీయ కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మరియు విదేశాల్లో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 10 వేల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్లు సురేష్, శ్రీధర్‌తో పాటు అగస్త్య హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 6 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, పింఛన్ సదుపాయం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులు కె. చంద్రశేఖర్ రావు, కేటీఆర్‌లకు కూడా 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. జూన్ 21న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వేలాది మంది తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి



సురేష్, ఓయూ జేఏసీ నాయకులు ప్రభాకర్, వీరేంటి విజయ్, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మొగిలిగిద్ద ప్రసాద్, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చెవుల కిషన్, ఓయూ ఉపాధ్యక్షుడు ఆరెకంటి శ్రీకాంత్, నాయకులు బాలు, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఊర్కొండపేటలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

కల్వకుర్తి జూన్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. వర్షాకాలంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామంలో పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, వరద నిర్వహణ, తాగునీటి భద్రత, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, కలుషిత నీటివల్ల కలిగే అనారోగ్య సమస్యలపై వివరించారు. 'జల సంరక్షణ -- మన సంరక్షణ' నినాదంతో భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టాలని, వనమహోత్సవ



కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, సీఐ నాగార్జున, ఎస్ఐ రమాదేవి, ఎంఈవో, ఏవో దీప్తి, పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మిన, సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు

### జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 6శనివారం రోజు మధ్యాహ్నం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రాజ నగర్ తండా కి చెందిన బాణావత్ సరిత ద్వీచక్ర వాహనం పై నాటు సారాయి ని రాజ నగర్ తండా నుండి రాయికల్ కు సరఫరా చేస్తుండగా జగిత్యాల ఎక్సైజ్ అధికారులు రాయికల్ వద్ద పట్టుకున్నారు. బాణావత్ సరిత వద్ద నుండి 6 లీటర్ల నాటు సారాయిని, రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసినారు. తదుపరి రాయికల్ తాసిల్దార్ ముందు లక్ష రూపాయలకు బైండ్ ఓవర్ చేసినారు. ఈ సందర్బంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ రాయికల్ మండలంలో ఎవరైనా గుడుంబాను అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు బెల్లం, పట్టిక విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఇట్టి దాడుల్లో ఎస్సై స్వప్న, సిబ్బంది మంజుల, మహేందర్, వెంకటేష్ బాబు, సాయిలు పాల్గొన్నారు.





## రాష్ట్ర వ్యాప్తంగా ప్రీ ప్రైమరీ రద్దు చేసి అంగన్వాడీలకే ఇవ్వాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 6

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ (సిఐటియు) పిలుపుమేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండల, మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు కు రాయికల్ మండల విద్యా వనరుల కేంద్రంలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ మొత్తం 4131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఐసిడిఎస్ ను బలోపేతం చేసే దిశగా, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వారి యొక్క డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల, మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# నటనతో అలరిస్తున్న ఉన్నతాధికారి

### -హోదాను మరిచి, నటనతో కార్మికులతో మమేకం



వార్త మిర్రర్ మందమర్రి జూన్ 6:

సింగరేణిలో ఉన్నతాధి కారిగా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే కళారంగం పై ఉన్న మక్కువతో తన లోని నటన కౌశల్యాన్ని చాటుతున్నాడు సింగరేణి మందమర్రి ఏరియాలో ఐఈడి డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న కాందారి కిరణ్ కుమార్. సహజమైన తన నటనతో అటు అధికారులను, ఇటు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. ఏరియా ఉన్నత అధికారిగా సింగరేణికి తనవంతు సేవలు అందిస్తూనే, సింగరేణి కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో తన హోదాను మరిచి, కార్మికులతో కలిసి, నటనతో ప్రజలకు పలు అంశాలపై చైతన్యం కలిగిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సింగరేణి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయనే ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు వీక్షణకులను విశేషంగా అలరించగా, తనదైన నటన కౌశల్యంతో వీక్షకులను మంత్రముగ్ధులు చేశారు. ముఖ్యంగా ఆయన పోషించిన అంబేద్కర్, రైతు పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రలకు ప్రాణం పోశారు. గతంలో సైతం ఆయన పలు కార్యక్రమాలలో తన నటన కౌశల్యాన్ని ప్రదర్శించినప్పటికీ ఏరియా ఉన్నత అధికారిగా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తూ, కమ్యూనికేషన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కార్మికులతో కలిసి కళాకారునిగా పాత్రలో లీనమై నటించడం గొప్ప విషయమని పలువురు ఆయన కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలందరికీ అత్యంత తొందరగా చేరువయ్యేది కేవలం కళా రంగం అని తెలిపారు. కలల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయాలని సదుద్దేశ్యంతో పలు పాత్రలు పోషించడం జరిగిందన్నారు. దీనికి సహకరిస్తున్న తోటి అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఊర్కొండపేటలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

కల్వకుర్తి జూన్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. వర్షాకాలంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామంలో పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, వరద నిర్వహణ, తాగునీటి భద్రత, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, కలుషిత నీటివల్ల కలిగే అనారోగ్య సమస్యలపై వివరించారు. 'జల సంరక్షణ -- మన సంరక్షణ' నినాదంతో భూగర్భ జలాల



## మన ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపండి

### ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 6బడిబాట లో బాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రాజానగరం లో ఉపాధి పనుల కార్మికుల వద్దకు వెళ్లి మన ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపండి వారి ఉన్నత భవిష్యత్ మన ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుంది అని ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ఆధ్వర్యంలో ఆలూరు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు క్రమశిక్షణతో, విద్యాబోధన, ప్రభుత్వం పిల్లలకు కల్పిస్తున్న ఉచిత పుస్తకాలు, నోటుబుక్స్, అల్పాహారం, గుడ్డుతో కూడిన మధ్యాహ్న భోజనం, రెండు జతల దుస్తులు, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు గ్రామస్థుల పర్యవేక్షణ అని వివరించారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భీమనాథని లక్ష్మణ్, రమేష్, నరహరి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజానగరం కార్యదర్శి రాజకుమార్, రాజేందర్, నర్సారెడ్డి, నల్లాల శేఖర్ పాల్గొన్నారు.

### భూపతిపూర్ విద్యార్థినికి కపిల్ విద్యా వారధి ఫౌడేషన్ లో దక్కిన చోటు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 6

శనివారం రోజు వెలువడిన కపిల్ విద్యా వారధి ఫౌడేషన్లో ఆరు సంవత్సరాల ఉన్నత చదువు కోసం ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ లో పదవ తరగతి చదివిన మామిడిపెల్లి సరస్వతి కి చోటు దక్కింది. ఈ ఫౌండేషన్ వారు అమ్మాయి ఆరు సంవత్సరాలు ఏ కోర్సు చదివినా సంస్థ ద్వారా చదివిస్తారు. సరస్వతి కి పదవ తరగతిలో 566మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీ లో కూడా సీటు సాధించింది. సర్పంచ్ భావన మహేందర్ మాట్లాడుతూ సరస్వతి ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి, అమ్మాయిని ఆశీర్వదించారు. సరస్వతి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు వి రమణీ , సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, కమారుద్దీన్, పుష్పలత, భవాని, శైలజ, వంశీధర్ రావు, నాయకులు సంజీవ చారి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, పీపీసీ చైర్మన్ లావణ్య, మహేశ్వర్ రావు, ఏనుగు ముత్యం రెడ్డి, వార్డ్ సభ్యులు అభినందించారు.



# బోటనీ పాఠ్యపుస్తక ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ జూన్ 6జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయికల్ పూర్వ విద్యార్థి, పూర్వ అధ్యాపకుడు మరియు ప్రస్తుతం కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల బోటనీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.పడాల తిరుపతి శనివారం రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్మీడియట్ బోటనీ పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోటనీ పాఠ్యపుస్తక సబ్జెక్ట్ కమిటీ సభ్యునిగా సేవలందిస్తున్న డా.తిరుపతి కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అధ్యాపకులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. విద్యార్థుల విద్యా నాణ్యత పెంపు, బోధనలో నూతన విధానాల అమలుపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా తమ కళాశాల పూర్వ విద్యార్థి, పూర్వ అధ్యాపకుడు రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవలు అందించడం గర్వకారణమని ప్రిన్సిపాల్ ఎస్. నిర్మల పేర్కొన్నారు. అనంతరం అధ్యాపక బృందం డా. తిరుపతిని శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏజీఎంసీ సభ్యుడు జె. రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపునకు డా. తిరుపతి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్ట వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి



## జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.

## డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీ-అఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





## బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..


సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.



## ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

## దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.